తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
04 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# పకడ్బందీగా నామినేషన్ల ఉపసంహరణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (జనం సాక్షి):** జిల్లాలోని భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసం హరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ భూత్పూర్ మున్సిపల్ పరిధిలో 10 వార్డు లు,దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్



ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సము దాయంలో (కలెక్టరేట్) కంట్రోల్ రూమ్ నం. ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు 08542-241165 సంప్రదించవచ్చని తెలిపారు. డ.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.



# హోరా హోరీగా కుస్తీ పోటీలు

**పోటీ పడేందుకు వందలాదిగా తరలివచ్చిన మల్ల యోధులు**

**ఫైనల్ విజేతలకు నగదు, వెండిని అందజేసిన ఎంపీ షెట్కార్**

**మల్ల యోధుల విన్యాసాలను వీక్షించిన వేలాది భక్తజనం**

**భద్రతను సమీక్షించిన స్థానిక సీఐ, ఎస్ఐలు**



## చేర్యాల మున్సిపల్ 12 వార్డులో 44 మంది బరిలో




**చేర్యాల ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** ఈనెల 11వ తేదీన జరగబోయే రెండవ సాధారణ ఎన్నికల్లో 12 వార్డుల్లో మొత్తం 57 మంది నామినేషన్లు వేయగా మంగళవారం 13 మంది ఉపసంహరిం చుకున్నారు. దీంతో 44 మంది అభ్యర్థులు బడిలో నిలిచి నట్లు సంబంధించి అధికారులు వివరాలు వెల్లడించారు. 12 వార్డుల్లో బిఆర్ఎస్ 11, సిపిఎం 1, కాంగ్రెస్12, బిజెపి 12, సిపిఐ 1, ఏఐఫ్ బీ 1, బిఎస్పి 1, స్వతంత్రులు 5 మొత్తం 44 మంది పోరులో ఉన్నారు.




## ముగిసిన కర్చల్ దర్గా జాతర ఉత్సవాలు

**కుస్తీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్**

రాయికోడ్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి) మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి కొనసాగుతున్న పీర్ల దర్గా ఉర్సు ఉత్సవాలు సోమవారం సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించి ముగించారు. విజేతలకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి. ఎస్సై చైతన్య కిరణ్, సర్పంచ్ ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డిలు అందజేసారు. చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కుస్తీ పోటీలలో గెలుపోట ములు సహజమేనన్నారు. వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డైరెక్టర్ పని రాజ్, నిర్వాహకులు బాబు కుమార్, సర్పంచులు బసవరాజ్ పటేల్, సంగారెడ్డి, లక్ష్మణరావు పాటిల్,మొగులయ్య పాల్గొన్నారు.

## కష్టపడితే మనదే విజయం..



**టిక్కెట్ రాని నేతలు అధైర్య పడొద్దు..**

**పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులలో వారికి ప్రాధాన్యం..**

**ఐక్యంగా పనిచేస్తే ఐదు మున్సిపాలిటీలు మనవే..**

**బీఫాంలు అందించిన పటాన్‌చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు**

పటాన్చెరు ఫిబ్రవరి3 (జనం సాక్షి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కష్టపడి ప్రజల్లోకి తీసుకుని వెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మిగతా3లో

# షేర్ వాల్ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం

**నోడల్ అధికారి వి.పి. గౌతమ్**



సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి) మండల పరిధి ఆరూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం రాష్ట్ర హౌసింగ్ సొసైటీ ఎండి,నోడల్ అధికారి వి.పి గౌతం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా అధికారులకు అడిగి తెలుసుకున్నారు. వచ్చే మార్చ్ నాటికి ఇందిరమ్మ ఇండ్ల గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలో షేర్ వాల్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల గృహాల పరిశీలించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎండి వీపీ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణంలో నిరుపేద కుటుంబాలకు తక్కువ వ్యాయాశితో , నాణ్యతతో షేర్ వాల్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల్లో తక్కువ సమయంలో, నిరుపేద ప్రజలకు సౌకర్య వంతంగా ఇల్లు అందించడంలో ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉందని,గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య మధును,గ్రామ పంచాయతీ కార్యదర్శి లను అభినందించారు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా లబ్ధిదారులతో మాట్లాడి షేర్ వాల్ టెక్నాలజీ ద్వారా



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన ఇండ్లతో తమ జీవన ప్రయాణం మెరుగుపడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ చలపతి, ఆర్డీవో జనార్దన్, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, తహసిల్దార్ బాలరాజ్, ఎంపీడీవో లక్ష్మీ, గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య మధు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాల్ల సిద్దన్న, హౌసింగ్ డిఈ మాధవ రెడ్డి,హౌసింగ్ ఏఈ రేష్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్, ఆర్ఐ గంగాధర్, గ్రామ ఉప సర్పంచ్ విఠల్,వార్డు మెంబర్లు, హౌసింగ్ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## 15వ వార్డ్ అభ్యర్థి వంక మల్ల జ్యోతి గడప గడప ప్రచారం

**నర్సాపూర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డ్ అభ్యర్థి వంక మల్ల జ్యోతి సాయికుమార్ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా అభ్యర్థి జ్యోతి సాయికుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నర్సాపూర్ 15వ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డ్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా జోరుగా ప్రచారం

**నర్సాపూర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**



నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సాయశక్తుల కృషి చేస్తానని వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా పేర్కొన్నారు. 9వ వార్డులో కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని తనను గెలిపిస్తే వాటన్నిటిని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో ఇంకేమైనా సమస్యలు ఉంటే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, నాయకులు శ్రీనివాస్,నరహరి, నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న క్రాంతి నాయక్



**నర్సాపూర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**
నర్సాపూర్ పట్టణంలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంతి నాయక్ తమ వార్డులో ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డులో ఏ సమస్య వచ్చినా 24 గంటలు ప్రజలు వెంట ఉంటూ కాలనీ అభివృద్ధి కోసం పాటు పడతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సంఘం రాష్ట్ర కేంద్ర కార్యాలయం కోసం రూ.5 లక్షల చెక్కుల అందజేసిన కేహెచ్ఆర్



**శివ్వంపేట ఫిబ్రవరి 3 జనంసాక్షి:**మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణములో తన వంతు పాత్ర పోషించదానికి మున్నూరు కాపు ఫౌండేషన్ లో ట్రస్ట్ సభ్యులుగా చేరే నిబంధనలు అనుసారించి 5 లక్షలు చెల్లించాలి అందులో భాగంగానే ఎం కే సంఘం ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ సంక్షములో మంగళ వారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యాయులు కల్లూరి హన్మంత్ రావు వారి కుటుంబ సభ్యులను 5 గురిని చేర్చారు. మొత్తం పెదరల్ బ్యాంక్ అబిడ్స్ బ్రాంచ్ పేరిట చెక్‌లను హన్మంత్ రావు అందజేశారు. గతంలోనే రూ. 1లక్షా 50 వెలను కల్లూరి హన్మంత్ రావు రాష్ట్ర సంఘం నేతలకు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ తదితరులు ఉన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న నాయకులు

చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)
మెదక్ పట్టణంలోని 27వ వార్డులో ఐతారం లలిత పక్షాన ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్దన్, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి ముత్తిగల రామచందర్, చిన్న శంకరంపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాడిగల మల్లేష్ ,కర్న సాయిలు, తొర్రి పద్మారావు ,ఖాజాపూర్ మాజీ ఎంపిటిసి పోచయ్య పాల్గొన్నారు.



## జగ్గంపేటలో గ్రామసభ

**చిలప్ చేడ్,03ఫిబ్రవరి జనంసాక్షి :-** మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో మంగళ వారం నాడు పంచాయతి ఆవరణలో గ్రామ సర్పంచ్ జానమొల్ల ప్రవంతి రాందాస్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో వున్నా సమస్యలపై చర్చలు జరిపి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మంచినీటి సమస్య రాంసింగ్ తండా, మంచ్య తండా మంచి నీటి సమస్య, గ్రామంలో శితిలావస్థలో వున్నా ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, గురించి గ్రామంలో నూతనంగా విద్యుత్ స్తాంబలు వైర్, ఎంజిఎన్ఆర్‌జిఇఆర్‌జిఎస్ నిధుల నుండి నూతన పనులు చేయుట గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



శ్రీమతి జానమొల్ల ప్రవంతి రాందాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉప సర్పంచ్ బండల్ల లింగమయ్య, మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య, వార్డ్ సభ్యులు,ఎఎన్ఎం పారమ్మ, ఎం ఎల్ హెచ్ పి దుర్గమ్మ,అంగన్ వాడి టీచర్ షహనాజ్ బేగం,ఆశ వర్కర్ అనిత, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శీలంపల్లిలో రైతు పొలంబడి..




**చిలప్ చేడ్,03ఫిబ్రవరి జనంసాక్షి :**
మండలంలోని శీలంపల్లి గ్రామంలో మంగళవారం నాడు కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయశంకర్ ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ శంకర్ మాట్లాడుతూ వ్యవసాయంపై సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగకర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బసవన్నప్ప, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విత్తన శుద్ధి గురించి చెప్పి, తర్వాత డెమో చేసి చూపించారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఐపీఎం పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ రోజు జరిగిన రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) ప్రత్యక్ష ప్రసారంలో వ్యవసాయ శాఖ అధికారిక వాట్సాప్ ఛానల్ మరియు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ యూట్యూబ్ ఛానల్ వాటిని సబ్ స్క్రిప్షన్.. చేసుకోవడం,యూరియాను తగిన సాంద్రతలో వాడటం,యాసంగి వరిలో చీడపీడల యాజమాన్యం,సుస్థిర వ్యవసాయంలో నానో యూరియా వాడకం, ఫార్మర్ రిజిస్ట్రేషన్ అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది. సర్పంచులు రాజేందర్ రెడ్డి, అనిల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అనిత, గ్రామ పెద్దలు గ్రామ రైతు సోదరులు ముకుంద రెడ్డి, సంజీవ రెడ్డి,సుధాకర్ రెడ్డి,చంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, కిష్ట రెడ్డి, నాగి రెడ్డి,నవీన్ రెడ్డి, భాగయ్య,సంఘయ్యా,మొగులయ్యా, మాధవి, వనజ,నిర్మల తదితరుల పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్త కమల మృతికి సంతాపం





**- రూ:20000 చెక్కును అందజేసిన అధికారులు**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 03, (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి కార్యకర్త మృతి చెందడం పట్ల జిల్లా, జహీరాబాద్, మండల శిశు సంక్షేమశాఖాధి కారులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. సోమవారం సాయంత్రం ఆటోను ఓ ట్రక్కు బలంగా ఢీకొన్న ప్రమాదంలో న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడి కార్యకర్త కమల (40) ఘటనా స్థలంలోని మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం వడ్డీకి తరలించి మంగళవారం మధ్యాహ్నం అంత్యక్రియలు చేపట్టారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా, జహీరాబాద్ డివిజన్ శిశుసంక్షేమ శాఖాధికారి సీడీపీఓ సుశీల ఆదేశం మేరకు మండలంలోని అంగన్వాడి క్లస్టర్లు సునీత, సద్గుణ, అనిత, విజయలక్ష్మి, మండల అంగన్వాడి కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు శోభ చేతుల మీదుగా.. బాధిత కుటుంబానికి రూ:20000 చెక్కును అందజేశారు. రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి కార్యకర్త మృతి చెందడం పట్ల మండలంలోని అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, తదితరులు అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించి సంతపం తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ఆదం సంతోష్ కుమార్ దంపతులు

**- కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇన్చార్జ్**




**కొమురవెల్లి ఫిబ్రవరి 3, (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయమును మంగళవారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ దంపతులు స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచన మండపంలో దంపతుల ను ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ కోర్కెలు తీర్చే కొమురెల్లి బండారు మల్లన్న స్వామిని దర్శించుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది ప్రతిసారి మల్లన్న కొండపోచమ్మ తల్లిని మేము కుటుంబ సమేతంగా దర్శించుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు మెరుగు నరేష్ కాపర్తి మల్లికార్జున్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో లక్ష్మీ నగేష్ ఇంటింటా ప్రచారం

**నర్సాపూర్, ఫిబ్రవరి 3, జనం సాక్షి**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి నగేష్ ఇంటింటా ప్రచార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి లక్ష్మి నగేష్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. 12వ వార్డులో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి ట్యాబ్ అందించిన మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

**నంగునూర్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)**



నిరుపేద విద్యార్థికి మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి ఉన్నత విద్యను కొనసాగించడానికి సాంసంగ్ ట్యాబ్ ఒదించారు. నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి ,చెందిన సాయి కుమార్ అనే ఒక విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించడానికి ట్యాబ్ అవసరమని త్వరగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి విద్యార్థికి విద్యాభివృద్ధికి తోడ్పడడానికి ట్యాబ్ సమకూర్చి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి కి విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## గుంజెట్టిలో ఘనంగా దర్గా గంధం ఊరేగింపు

**- ఆట,పాటలతో ఆడి పాడిన భక్తజనం**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 03, (జనం సాక్షి) :** మండలంలోని గుంజేట్టి గ్రామంలో పీర్ గైబ్ సాహెబ్ దర్గా గంధపు ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు అట్టహాసంగా, ఉల్లాసంగా, ఘనంగా నిర్వహించారు. న్యాల్ కల్ దర్గా ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా ఆనవాయితిలో భాగంగా సోమవారం రాత్రి గ్రామం నుండి న్యాల్ కల్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాకు గంధంతో ఊరేగింపుగా వెళ్తుంటారు. సోమవారం రాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వాజిద్,మజీద్ కమిటీ అధ్యక్షుడు యూసుబ్ ఆధ్వర్యంలో గంధపు ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సోమవారం రాత్రి గ్రామ పంచాయతీ ఆవరణలోని దర్గా నుండి ప్రారంభమైన గంధం ఊరేగింపు మంగళవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఊరేగింపులో పాల్గొని ఆట, పాటలతో ఆడిపాడారు. అనంతరం దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహక భక్తులు అలావుద్దీన్, అల్ బకాష్, యాదుల్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.





## 5వ వార్డులో అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ ఇంటింటా ప్రచారం

**జనం సాక్షి ఫిబ్రవరి 3 నర్సాపూర్**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీరాజు యాదవ్ కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేయడం తో పాటు ప్రభుత్వ పథకాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జింకల శ్రావణి ప్రవీణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీటీసీ మల్లేశం నాయకులు సురేష్ చిన్న మల్లేష్ శ్రవణ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి


**- కలెక్టర్, డిఓకు ఫిర్యాదు..**

పెబ్బేరు ఫిబ్రవరి 3 (జనం సాక్షి)

పెబ్బేరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థులు మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పాఠశాలల్లో కనీస సౌకర్యాలపై దృష్టి సారించడం లేదని వాపోయారు. అదేవిధంగా పాఠశాలకు వచ్చిన నిధులపై ఖర్చు చేయడం లేదని, ఇదేమిటి అని ప్రశ్నిస్తే విద్యార్థుల ను బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతినిత్యం త్రాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని తెలిపారు. మంచినీటి ట్యాంకులు కడగడం లేదని అవి తాగి అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమి పట్టి నట్టుగా వ్యవహారిస్తున్న ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రావు పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక విచారణ... ఎంఈవో ప్రధాన ఉపాధ్యాయులపై వచ్చిన ఫిర్యాదులు ప్రాథమికంగా విచారిస్తున్నట్లు మండల విద్యాధికారి జయరాములు తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కష్టపడితే మనదే విజయం..

మంగళవారం ఐదు మున్సిపాలిటీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ ఫాం లను అశోక్ నగర్‌లోని కాట నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఉన్న నాయకులనే కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. టికెట్ల కేటాయింపులు సర్వే ఆధారంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు వివరించారు. టికెట్లు రాని అభ్యర్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులలో టికెట్ రాని నేతలకు పెద్దపీటవేస్తామని హామీ ఇచ్చారు. ఆ నేతలు నిరుత్సాహపడకుండా ఆయా వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా కృషి చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.





## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):
మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 31 వార్డులకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్ పార్టీ అభ్యర్థుల తరపున అధికారులకు బీఫాంలను మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ టిక్కెట్లు కేటాయించినట్లు వివరించారు. మున్నూరు కాపు , ముస్లింలకు 4, ముదిరాజ్, ఎస్సీ ( మాదిగ) లకు 3, లింగాయత్, గౌడ్స్ , వంజరి కులస్తులకు 2 చొప్పున టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. వీరితోపాటు ఎస్సీ (మాల), పూసల, యాదవ్, బుడగ జంగం, ఎరుకల, ఆర్య క్షత్రియ, కుంచెఎరుకల, క్రిస్టియన్, చాకలి, పద్మశాలి,మేర కులస్తులకు ఒకటి చొప్పున టికెట్టు బి ఫామ్ లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న చిన్నగంపూర్ సర్పంచ్



మెదక్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీని కొల్చారం మండలం చిన్న ఘణపురు గ్రామా సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే చిన్న ఘణపురు గ్రామంలో ఎవరైనా ఆడపిల్ల పుడితే మీ ఇంటి మహాలక్ష్మి కి మా ఇంటి చిరు కనుకగా 5116 రూపాయలు సొంత డబ్బులు ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం చాకలి జ్యోతి శ్రీనివాస్ దంపతులకు ఆడపిల్ల పుట్టినందుకు మంగళవారం గ్రామస్థుల సమక్షంలో జ్యోతి శ్రీనివాస్ దంపతులకు 5116 నగదు అందజేశారు. సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నిర్ణయం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పార్టీల పరంగా బీఫారాలు..

పెబ్బేరు ఫిబ్రవరి 3 (జనం సాక్షి)



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఆశావాహుల బుజ్జగింపులకు ముగింపు పలికారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీ నుండి టికెట్ ఆశించిన ఆశావాహులకు బుజ్జగింపు పలికారు. ఈ క్రమంలో పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న 12 వార్డులకు అభ్యర్థులను కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి అభ్యర్థులకు బీఫారాలు అందజేశారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభ్యర్థులకు బీఫారాలు అందజేసి అభినందనలు తెలిపారు. పార్టీలో ఉంటే ఆశావాకులకు భవిష్యత్ కాలం ఉన్నత అవకాశాలు తెలిపారు. జనాలతో వాటిలవారీగా ప్రచారాన్ని నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకున్నారు.



# దేవాలయం అంటే కోరికలు తీర్చే కేంద్రం కాదు : హంపి పిఠాధిపతి

## విద్యారణ్య భారతీ స్వామీజీ





శివ్వంపేట ఫిబ్రవరి 3 జనంసాక్షి: దేవాలయాలు అంటే మనుషుల యొక్క కోరికలు తీర్చే కేంద్రాలు కాదని, జగత్తులోనే మన సనాతన ధర్మమే గొప్పదని హంపి ఫిఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ అన్నారు. సనాతన ధర్మ, హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ తన యొక్క క్షేత్ర పర్యటన భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గోమారం, ఆ తర్వాత పెద్దగొట్టిముక్ల గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. మొదటగా పీఠాధిపతి గోమారం గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి, అక్కడ స్వామివారికి 11 మంది రుత్విక్కులతో కలిసి శతా రుద్రాభిషేకం చేపట్టారు. ఆ తర్వాత అర్చకులు స్వామివారి పాదపూజ నిర్వహించారు. అక్కడి నుంచి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలోని ప్రాచీన ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి చేరుకోగానే వేద పండితులు పూర్ణకుంభంతోని ఆయనకు స్వాగతం పలికారు.

ఆయన దేవాలయం చుట్టూ ప్రదక్షిణ గా వెళ్లి వటవృక్షం మధ్యలో ఉన్న ధ్వజస్తంభాన్ని స్పర్శించారు. ఆ తర్వాత దేవాలయంలోకి వెళ్లి స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం, రుద్రాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. ఈ కలియుగంలో మానవుడిగా జన్మించి, మనిషిలా ఎలా బ్రతకాలో దేవాలయం తెలియజేస్తుందన్నారు. పూజలు ముగిసిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో శివస్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజాధి కార్యక్రమాలలో ప్రముఖ వేద పండితులు శాస్త్రుల అయోధ్య రామశర్మ, ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయ నిర్వాహకులు గోలీపల్లి హనుమంత్ రెడ్డి కవిత దంపతులు, మాజీ ఎంపిటిసి సులోచన ధర్మారెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ నవీన్, ఆలయ అర్చకులు చండిక శర్మ, నాయకులు మురళీ రెడ్డి, వీరారెడ్డి, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వేద పండితులు, భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.

## సేవాలాల్ జెండా ఆవిష్కరణ కోసం స్థలం ఇవ్వండి



రేవల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి)
గిరిజన (లంబాడా) ఆరాధ్య దైవం అయినా సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గోపాలపేట మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జెండా ఆవిష్కరణ పండుగ జరుపు కొనుటకు బస్టాండ్ ఆవరణంలో స్థలము కేటాయించాలని గోపాల్ పేట్ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, నాను నాయక్, కాశీ నాయక్, జంప్లా నాయక్, అమ్రు నాయక్, పెట్య నాయక్, జగపతిబాబు, నరేష్ నాయక్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం



## - ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 3 జనంసాక్షి
ప్రస్తుతం జరుగుతున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, భీమా వ్యక్తం చేశారు.

మంగళవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, చిన్నారెడ్డి గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో 33 వార్డులు. పెబ్బేరు మున్సి పాలిటీ లోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజ యం సాధిస్తారని, అన్నారు.ప్రజలు ప్రతిపక్షాలు నమ్మే పరిస్థితిలో లేరని, గత పదివేల కాలం కేవలం ప్రతిపక్ష నాయ కులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుతున్నా యని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫాంలో పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి తీరుతామని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుం టుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డితో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఆయన బీఫాంలో పంపిణీ చేశారు.

## రైతుల రాస్తారోకో

**-యాప్ ద్వారా కాకుండా నేరుగా యూరియా ఇవ్వాలని రైతుల డిమాండ్**



చిన్నశంకరంపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి)
పంటకు సకాలంలో యూరియా దొరక నందున రైతులు గవలపల్లి రైతు వేదిక మెదక్– చేగుంట రోడ్డుపై రాస్తా రోకో నిర్వహించారు. పంట కాలంలో సరైన యూరియా దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ఓవైపు యూరియా అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కాగా ఈ యాప్ నుండి రైతులకు యూరియా సప్లై చేయడం పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, యాప్ తో కాకుండా నేరుగా యూరియా సప్లై చేయాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి రైతులను సముదాయించి వ్యవసాయాధికారిని లక్ష్మి ప్రవీణ్ ను పిలిపించి మాట్లాడడంతో రైతులు రాస్తారోకో విరమించుకున్నారు.

**యూరియా వచ్చింది**

**– వ్యవసాయ అధికారి లక్ష్మం ప్రవీణ్**

యూరియా మండలానికి లారీ ద్వారా వచ్చిందని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్ రైతులకు సూచించారు. యాప్ ద్వారా ఓటిపి రాకపోవడం వాస్తవమేనని సాయంకాలం నుండి రైతులకు యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక, మట్టి పంటలపై అవగాహన




రేవల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి)
ఎన్ఎస్ఎస్ యూనిట్ 2&4 శీతాకాల శిబిరం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్), వనపర్తి వారు ఏదుల మండల కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వయంగా స్కిట్లు ప్రాక్టీస్ చేసి బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, మద్యం డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన వంటి అంశాలపై నాటక ప్రదర్శనలు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. వాలంటీర్లు ప్రదర్శించిన స్కిట్ సమాజంలో మార్పుకు దోహదపడేలా ఉన్నాయనీ, ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలన, మద్యం--డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలనే సందేశాన్ని స్పష్టంగా ప్రజలకు చేరవేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో ఓటును ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ప్రదర్శించిన స్కిట్ ఎంతో ఆనందాన్ని కలిగించిందని సూచించారు. ఆ తర్వాత మట్టి పంటలు బాగా పెరగడానికి, నీటిని నిల్వ చేసుకోవడానికి, పోషకాలను అందించడానికి, అలాగే పర్యావరణాన్ని సమతుల్యంలో ఉంచడానికి ఎన్ఎస్ఎస్ వాలంటర్స్ కు అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఏదుల, సింగాయిపల్లి వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించామని ప్రోగ్రాం అధికారి దామ్ సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘవేంద్ర, వెంకటస్వామి, గ్రామ ఇంచార్జీ రమేష్, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు హాజరయ్యారు.

# అభివృద్ధి చేశాం.. అభ్యర్థులను గెలిపించండి



## బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి

. తూప్రాన్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికలలో తూప్రాన్ మున్సిపాలిటీలోని 16 స్థానాలను కైవసం చేసుకుని మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటామని టిఆర్ఎస్ ఇన్చార్జి ప్రతాపరెడ్డి ఎన్నికల ఇన్చార్జి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ లో 16 వార్డులకు బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రకటించి వారికి బీఫాం ల అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని తూప్రాన్ అభివృద్ధి జరిగిందని అభివృద్ధిని చూసిన ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారని అన్నారు. అభివృద్ధిని చూసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తూప్రాన్ మున్సిపల్ లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు నాయకులు కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని గజ్వెల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఇంచార్జ్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సతీష్ చారి తో కలిసి తూప్రాన్ లో 16 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల జాబితా ప్రకటించారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ కలిసికట్టుగా పని చేసి తూప్రాన్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జండా ఎగిరేలా చొరవ తీసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తూప్రాన్ అభివృద్ధికి పాటుపడిన తీరును, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి పట్టణ ఇన్చార్జి సతీష్ చారి వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు. ఒకటో వార్డు బొంది రజిని రాఘవేంద్ర గౌడ్, రెండవ వార్డు దామరంచఅన్వేష్ రెడ్డి, మూడవ వార్డు బైరం సత్యలింగం, నాలుగో వార్డు రాథోడ్ జైపాల్, ఐదవ వార్డు చెలిమెలప్రియాంక ఆరో వార్డు కొక్కొండ సమత కాశిరెడ్డిఏడవ వార్డు మనీ నాగరాజు ఎనిమిదవ వార్డు బొడ్డు రాధాకుమారి 9వ వార్డు బొల్లి పోయిన ఐలయ్య, పదో వార్డు మునిరాతి లక్ష్మీ మల్లేష్ ,11వ వార్డు కానుకుంట సుదర్శన్, 12వ వార్డు బొంది అరుణ వెంకట గౌడ్, 13వ వార్డు చెలిమెల రాములు, 14వ వార్డు పోతురాజు రచన ధనరాజు ,15వ వార్డు మాసాయిపేట మన్నెమ్మ అంజయ్య గౌడ్ ,16వ వార్డు బుక్క ప్రవంతి విజయకుమార్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి పట్టణ ఇంచార్జి సరాఫ్ సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు

# తుమ్మలపల్లి లీల సంజీవులును గెలిపించండి

మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 03 : చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులుని అత్యధిక ఓట్లతో గెలిపించాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను నేరుగా అర్థం చేసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపిస్తే, 10వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను సమగ్రవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, 10వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులును గెలిపించి, అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ కృష్ణ, ఈగ కనకరాజు, రుద్రారం దుర్గయ్య, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవకాశం

చిన్న శంకరంపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి) ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మోడల్ స్కూల్లో ప్రవేశం పొందడానికి ఆసక్తి గల విద్యార్థులు 28 /2/2026 తేదీ వరకు దగ్గరలోని మీసేవ కేంద్రంలో అప్లై చేసుకోగలరు. ఈ అవకాశాన్ని విద్యార్థులు మంచి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని సద్వినియోగం చేసుకోగలరని గజగట్లపల్లి హెడ్మాస్టర్ గాలయ్య అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

## శ్రీలక్ష్మీనారాయణ స్వామి శకటోత్సవం



రాజాపూర్ ,ఫిబ్రవరి 3(జనంసాక్షి) : రంగారెడ్డిగూడ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం శకటోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు ఎద్దుల బండ్లను రంగురంగుల కాగితాలతో అలంకరణ చేసి, డప్పుల దరువులతో ఊరేగింపుగా దేవాలయం చుట్టూ తిప్పడం జరిగింది. ఆలయ ధర్మకర్త జనంపల్లి దిలీప్ రెడ్డి, శశికళా రెడ్డి, ప్రదీప్ రెడ్డి దంపతులు, కిరణ్మయి , దుష్యంత్ రెడ్డి దంపతులు, గ్రామ యువకులు శివప్రసాద్, మల్లేష్, వినోద్, సంజీవ్, వెంకటేష్,వినోద్ గుప్త, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



శివ్వంపేట ఫిబ్రవరి 3 జనంసాక్షి : బాధిత కుటుంబానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం అండగా ఉంటుందని సర్పంచ్ గినిబైటి ప్రవీణ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధి లోని చండి గ్రామంలో బంగారిగాని దుర్గయ్య మరణించిన విషయం తెలుసుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్ సౌజన్య నరేష్, పాలక మండలి సభ్యులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సందిల శ్రీనివాస్ గౌడ్, షేక్ నలేహా అబ్దుల్ లతీఫ్, కర్రె వీరేష్ ,బంగారిగారి వెన్నెలా నాగరాజు, నాయకులు ఏసుగు కృష్ణరెడ్డి, గంటన్నగారి నవీన్, మధు, శంకరయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

- వార్డు సభ్యులు - మద్రాసు శివ యాదవ్

వెల్దండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామ పంచాయితీకి వర్కర్‌గా పని చేస్తున్న వెంకట్రామ్ గారి మాతృమూర్తి గారు భీచ్చని గారు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న చెదురుపల్లి గ్రామ 5వ వార్డ్ మెంబర్ మద్రాస్ శివ యాదవ్ ఆ యొక్క కుటుంబానికి పరామర్శించిన 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబం అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెదురుపల్లి గ్రామ యువ నాయకులు తగుళ్ల రాజు యాదవ్, కొమ్మగోని మహేష్ గౌడ్,దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.



# పి.హెచ్.సి.లలో రోగులకు మెరుగైన రక్త పరీక్షలు నిర్వహించాలి



## ల్యాబ్ టెక్నీషియన్లకు శాలువలతో ఘన సన్మానం

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేయుటకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నూతన ల్యాబ్ టెక్నీషియన్ నియామక పోస్టులలో విధులలో చేరిన 15 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ ప్రత్యేకంగా సన్మానించారు. గ్రామీణ గిరిజన పట్టణ ప్రాంతాల ఆరోగ్య సేవలు మెరుగుపరుటకు ల్యాబ్ టెక్నీషియన్లు దోహదపడాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వైద్యులు సూచించిన మూత్ర, రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ కు అవసరమైన రక్త నమూనాలు పంపించి వ్యాధి నిర్ధారణలో రోగులకు తోడుపాటుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రాజశేఖర్, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ సంఘ అధ్యక్షులు పి.కళ్యాణ్ కృష్ణ రావు, ల్యాబ్ టెక్నీషియన్లు చంద్రశేఖర్, ఆంజనేయులు, నారాయణ, శశికుమార్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదరించండి అభివృద్ధి చేస్తా

### - 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత





సదాశివపేట, ఫిబ్రవరి 03 (జనం సాక్షి)
సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపింస్తే వార్డు ను అభివృద్ధి చేస్తానని పులిమామిడి మమత రాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం 12వ వార్డులో మమత విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 12వ వార్డులో ఇప్పటికే పులిమామిడి రాజు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కౌన్సిలర్ గా అవకాశం వాడు లోని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వాడు ప్రజలకు అందేలా కృషి చేస్తారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో నెట్వర్క్ నూతన సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరణ

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 3 (జనం సాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మంగళవారం స్వేరో నెట్వర్క్ నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించాడనీ, గురుకుల సెక్రెటరీగా ఉన్నప్పుడు ఎంతో మంది బడుగు బలహీన వర్గాల పిల్లలను గొప్ప స్థాయిలో నిలబెట్టినటువంటి వ్యక్తి, చదువే ఉన్నత స్థానాన్ని తెలుపుతుందని బలంగా నమ్ముతున్నటువంటి వ్యక్తి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరో వైస్ ప్రెసిడెంట్ రఫీ, ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదరించండి అభివృద్ధి చేస్తా

### 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత



సదాశివపేట, ఫిబ్రవరి 03 (జనం సాక్షి)
సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపింస్తే వార్డును అభివృద్ధి చేస్తానని పులిమామిడి మమత రాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం 12వ వార్డులో మమత విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 12వ వార్డులో ఇప్పటికే పులిమామిడి రాజు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కౌన్సిలర్ గా అవకాశం వాడు లోని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వాడు ప్రజలకు అందేలా కృషి చేస్తారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో అధికారుల శిక్షణా శిబిరం విజయవంతం



వెల్దండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :
డా. ఎం.సి.ఆర్. హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్, హైదరా బాద్‌లో తెలంగాణ రాష్ట్ర గ్రూప్-I అధికారుల కోసం నిర్వహించబడుతున్న సమ్మిళిత ఫౌండేషన్ కోర్సులో భాగంగా, అధికార శిక్షణార్థులను రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుబంధంగా పంపించే కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కార్యక్ర మంలో భాగంగా 02 ఫిబ్రవరి 2026 నుండి 05 ఫిబ్రవరి 2026 వరకు అధికార శిక్షణార్థులు (ఇంం) వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అనుబంధంగా ఉన్నారు. ప్రతి పాఠశాలకు 10 మంది అధికార శిక్షణార్థులు రెండు రోజుల కాలానికి అనుబంధంగా పాల్గొన్నారు.ఈ క్రమంలో, ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాల, కల్వకుర్తిలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రూప్-I అధికారులు అయిన డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు పాల్గొని విద్యా వ్యవస్థ, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సమస్యలు, పాలనా విధానాలపై అవగాహన పొందారని వారు పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా అధికారులకు క్షేత్రస్థాయి అనుభవం లభించిందని తెలిపారు.




## మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభావాలకు తావు లేదు

**ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు**

**మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాలకు తావు లేదని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు రవి కిరణ్ అన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవోలు ,మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. వెస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ఎన్నిక జరగాలని, ఎవరైనా బలవంతంగా ప్రలోభాలు చేసిన, బెదిరించిన, చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మృత దేహానికి పూలమాల వేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అంతేకాకుండా కుటుంబానికి అందుబాటులో ఉండి ఎప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కొయ్యల పుల్లయ్,ఎండీ అమీదు ఎండి రషీద్ ,6 వార్డ్ మెంబర్ మారేపల్లి శ్రీను, పిట్ల సుధాకర్ గంటల రామకృష్ణ,మట్ట సత్యం గౌడ్,పిల్లి వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు : కానుగుల జోగయ్య**

వెల్దండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను అందజేయడం జరిగింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించడం జరిగింది. అదేవిధంగా ఎప్పుడు మీకు నేను అందుబాటులో ఉండి మీకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం,మాజీ ఎంపీటీసీ చలిచిమల నిరంజన్,వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్,వార్డు సభ్యులు రేవల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా కుస్తీ పోటీలు

న్యాల్ కల్, ఫిబ్రవరి 03, (జనం సాక్షి) : తొడ కొట్టడాలు.. కండరాల విన్యాసాలు.. మీసం మెలి వేతలు.. డప్పుల దరువులు.. వీక్షకుల ఈలలు, కేరింతలు, అరుపులు.. మల్లయోధుల విన్యాసాలతో.. అంతర్రాష్ట్ర కుస్తీ పోటీల్లో మల్ల యోధులు విజేత కోసం నువ్వా నేనా అన్నట్లు, ఉర్స్ మే సవాల్ అంటూ.. అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు హోరా హోరీగా జరిగా. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన దాదాపు 300 మందికి పైగా పోటీ పడేందుకు మల్ల యోధులు తరలివచ్చారు.

పీర్ గైబ్ సాహెబ్ దర్గా (న్యాల్ కల్ జాతర) ఉత్సవాల భాగంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యూనుస్ ఖాన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు, మంగళవారం ఉదయం అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ హాజరై విజేతలకు నగదు, వెండి, ట్రోఫీలను అందజేశారు.

హోరాహోరీగా కుస్తీ పోటీలు.. ఆకట్టుకున్న మహిళల మల్లయోధుల విన్యాసాలు న్యాల్ కల్ గ్రామ శివారులోని పీర్ గైబ్ సాహెబ్ 359వ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన కుస్తీ పోటీలకు వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 300కు పైగా మల్లయోధులు పోటీ పడేందుకు తరలివచ్చారు. ఉత్సవ నిర్వాహకుల నిర్ణయం మేరకు 66 మల్లయోధులతో కుస్తీ పోటీలను నిర్వహించారు. ప్రముఖ క్రీడాకారుడు మహబూబ్ పాటిల్ పర్యవేక్షణలో పోటీపడ్డ 66 మంది మల్లయోధుల్లో 33మంది మల్ల యోధులను విజేతలుగా ప్రకటించి పలువురికి నగదు, వెండి, ట్రోఫీలను అందజేశారు.

ఫైనల్ పోటీలో హైదరాబాద్ కు చెందిన కుషాల్, మహారాష్ట్రకు చెందిన సంతోష్ ల మధ్య దాదాపు అరగంట పాటు విజయం కోసం నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. చివరకు విజేతగా నిలిచిన కుశాల్ కు స్థానిక సహకార సంఘం మాజీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి రూ:30000, స్థానిక సర్పంచ్ బేగరి జ్యోతిలక్ష్మి ప్రవీణ్ కుమార్ లు రూ:25000లను ఎంపీ, ఉత్సవ నిర్వాహకుల చేతుల మీదుగా అందజేశారు. న్యాల్ కల్ కు చెందిన విజేత ఇర్ఫాన్ కు 5తులాల వెండిని స్థానిక మాజీ ఉపసర్పంచ్ ఖాదర్ సాబ్ అందజేశారు. మహిళల మల్లయోధుల పోటీల్లో కర్ణాటక చెందిన జ్యోతి, మహారాష్ట్రకు చెందిన దివ్యశ్రీల మధ్య పోటీ ఆసక్తికరంగా సాగింది. విజయం సాధించిన దివ్యశ్రీకి న్యాల్ కల్ కు చెందిన కీ:శే: గొల్ల నిషిత (28) జ్ఞాపకార్థం..




కుటుంబ సభ్యులు గొల్ల నర్సింలు, దత్తు ఆధ్వర్యంలో ఎంపీ, భక్తుల చేతుల మీదుగా 5తులాల వెండిని అందజేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకట్ 5తులాల వెండిని మరో విజేతకు అందజేశారు. ఉత్సవ నిర్వాహకులు, స్థానిక, వివిధ గ్రామాలకు చెందిన పలువురు భక్తులు విజేతగా నిలిచిన మల్లయోధులకు నగదుతో పాటు వెండి, ట్రోఫీని అందజేశారు. అనంతరం దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనంతో దర్గా ఉత్సవ ఆవరణ భక్తులతో కిట కిటలాడింది. కుస్తీపోటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్ ల పర్యవేక్షణలో పోలీసుల బృందం భద్రతను పర్యవేక్షణ చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహక భక్తులు, పలువురు అధికార, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

– బిఆర్ఎస్ అభ్యర్థి ప్రియాంక తులసి

సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి) వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ 23 వార్డు అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. మంగళవారం వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి మాట్లాడుతూ వార్డు ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి విఫలమైందని, కాంగ్రెస్



పార్టీ బాకీ కార్డును ప్రజలకు అందజేసి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,వార్డు మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి ,మలపాడ్ సర్పంచ్ సంతోష్ గౌడ్, పార్టీ శ్రేణులు చిక్కుల మల్లేశం,అర్జున్ గౌడ్,మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

మిడ్జిల్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి)

మాజీ మంత్రి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మిడ్జిల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి ప్రదాత జనం మెచ్చిన నాయకుడు చర్లకోల లక్ష్మారెడ్డి. పిలిస్తే పలికే ప్రజా బాంధవుడు. రైతు బాంధవుడు రైతుబిడ్డ లక్ష్మారెడ్డి అని పేద ప్రజల అభివృద్ధి కోసం సొంత పొలాన్ని ఇచ్చిన నాయకుడని అన్నారు. అనంతరం మిడ్జిల్ మండలం కేంద్రం నుండి ర్యాలీగా జడ్చర్లలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రేణులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నూతన సర్పంచులు, గ్రామాల నాయకులు పాల్గొని బయలుదేరారు.

## 22 వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం**



సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 22వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను దీవించి గెలిపిస్తే సేవకురాలుగా ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సొంత నిధులతో వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు**

**- మున్సిపాలిటీ బరిలో ఉన్న అభ్యర్థులకు బీఫామ్ లు అందజేత**

అమీన్పూర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)

పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని మున్సి పాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుం దని పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ధీమా వ్యక్తం చేశారు. మంగళ వారం కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మున్సి పల్ బరిలో ఉన్న అభ్యర్థులకు బి ఫామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం లోని ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుం దన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయా మున్సిపాలిటీల నాయకులు అభ్యర్థులు పాల్గొన్నారు.





## మరోసారి అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

**- 10వ వార్డు అభ్యర్థి సాతాని శ్రీశైలం**

సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి)
జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సాతానీ శ్రీశైలం అన్నారు. మంగళవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి సాతాని శ్రీశైలం మాట్లాడుతూ గతంలో తనకు వార్డు ప్రజలు అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డును అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డును మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జులు సర్పంచ్ తౌంట కృష్ణ, మాజీ సర్పంచ్ లు లక్ష్మ రెడ్డి, సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్త్యాల తేజ గెలుపుకై కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 03 : చేర్యాల పట్టణంలోని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావేత్త ముస్త్యాల తేజను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో చేర్యాల ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందని పట్టణంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. కాంగ్రెస్ ద్వారానే పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బంధీగ రాకేష్ కృష్ణన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, చెవిటి లింగం,ముస్త్యాల కిష్టయ్య, రంగు శంకర్, అవుశర్ల యాదయ్య,మిట్టపల్లి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దీవించి గెలిపిస్తే... సేవకురాలుగా పనిచేస్తా

**- 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస**

సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి)
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తనను దీవించి గెలిపిస్తే 5 సంవత్సరాల పాటు వార్డు ప్రజలకు ఒక సేవకురాలుగా పనిచేస్తానని 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. పట్టణాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనని భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. వార్డు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహాయ సహకారాలతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న,వార్డు ఇంచార్జి రాములు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,మహిళలు పాల్గొన్నారు.



# మరోసారి అవకాశం ఇవ్వండి .. అభివృద్ధి చేస్తా

**19వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నా : కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి)
గతంలో తాను కౌన్సిలర్‌గా 19వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రోజా నాగరాజ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చేతి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహనతో పాటు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.
19వ వార్డులో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించడమే కాకుండా, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి కోసం తపనపడే తనకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి సహకారంతో 19వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం



**ఎస్ఐ శ్రీధర్ రెడ్డి**

హత్నూర, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)
మండలంలోని కాసాల గ్రామానికి చెందిన స్వర్గీయ పాముల కిరణ్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా గ్రామ సమీపంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీల్లో అంబేద్కర్ యువజన టీం అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి విజేతగా నిలిచింది. టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రెండు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా సాగిన క్రీడా పోటీల్లో ప్రత్యర్థి జట్లను మట్టికరిపించిన అంబేద్కర్ టీం విజయం కేతనం ఎగుర వేయగా శివాజీ యూత్ టీం రన్నర్ గా నిలిచింది.క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ శ్రీధర్ రెడ్డి పోటీలో విజయం సాధించిన అంబేద్కర్ టీమ్ కు ట్రోఫీతో పాటు నగదును బహుమతిగా అందజేశారు.అదే గాకుండా కిరణ్ కుమార్ జ్ఞాపకార్థం క్రీడాకారులకు హెల్మెట్లను ఉచితంగా అందించారు.ఈ సందర్భ ంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడుపుతున్న క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వారు సూచించారు. ప్రమాదాలు జరిగిన ఘటనల్లో ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించని కారణంగానే మృత్యు వాత పడుతున్నారని వారన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం,మాజీ ఎంపీటీసీ వెంకటేశం గుప్తా, ఎవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు**

నాగల్గిద్ద ఫిబ్రవరి 3 (జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శేట్కర్ ఆధ్వర్యంలో మంగళ వారం పట్టణంలోని 8వ వార్డు మనసునపూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తుకరంతో పాటు ఆయన అనుచరులు సుమారు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు,కార్యకర్తలు తెలిపారు. వారితో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, రహీం,గౌస్ చిస్తీ, డ్యానియల్, మైపాల్, విట్టల్ తదితరులు ఉన్నారు.



## సుస్థిరమైన పాలనకు బీజేపీ అభ్యర్థులను గెలిపించండి



తూప్రాన్ ఫిబ్రవరి 2 ( జనం సాక్షి): సుస్థిరమైన పాలన కోసం బీజేపీ గెలిపించాలని సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల పార్టీ అభ్యర్థులను ప్రకతించి బిఫామ్ లు అందచేశారు. మోడీ నాయకత్వం లో దేశం ప్రపంచ శక్తి గా ఎదుగుతుంది అని అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ సమావేశం లో నత్తి మల్లేష్, జానకిరామ్ గౌడ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

**8వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్**

**సదాశివపేట ఫిబ్రవరి 3(జనం సాక్షి)**
జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చేయి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి,పార్టీల మాటల గారితో మోసం చేస్తాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గమనించలని కోరారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలు అవకాశం కల్పించి తనను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. కొవ్వూరు సత్యనారాయణ గౌడ్,విట్టల్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి వైఖరి మార్చుకోవాలి

**సీనియర్ నాయకులకు కనీస గౌరవం ఇవ్వని కొమ్మూరిపై ఆగ్రహం**

**ఆత్మగౌరవాన్ని చంపుకొని పార్టీలో పని చేయలేను**

**- చేర్యాల మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్**




చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 03 : 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాడని చేర్యాల మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కొమ్మూరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం తన శక్తిని యుక్తిని అనుభవాన్ని వృత్తిని సైతం దారబోసి ఆయన గెలుపు కోసం తీవ్రమైన కృషి చేశానని అన్నారు. అయినప్పటికీ కూడా దురదృష్టవశాత్తు ఓటమిని ఎదుర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆయన నుండి మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తన 40 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానంలో తాను ఎప్పుడు కూడా ఇంత నిర్జీవంగా, నిస్క్రియ, అచేతనంగా ఎన్నడూ లేనని అన్నారు. పది సంవత్సరాలపాటు స్వర్గీయ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి, మండల శ్రీరాములు, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో సైతం కలిసి విభేదించి కూడా పనిచేశారని గుర్తు చేశారు. ఇన్నేళ్ల రాజకీయ ప్రస్థానంలో తాను ఎలాంటి అవమానాలకు గురి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరిగినప్పటికీ ఆత్మ గౌరవాన్ని చంపుకొని పని చేయడానికి ప్రధాన కారణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావడం, ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షుడు కావడం ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భావించి అంతకుమించి తప్పకుండా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తాడని దృఢమైన నమ్మకంతోటే ఇంతకాలం వేచి చూశానని, అభివృద్ధిని ఆటుకెక్కించి, రెవెన్యూ డివిజన్ అంశాన్ని తుంగలో తొక్కి ఈ రెండేళ్ల పాలనలో చేర్యాల ప్రాంతానికి ప్రతాప్ రెడ్డి ద్వారా వీసమెత్తు పని కూడా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన అధికారాన్ని అవకాశాలను ఓటేయ్యని ప్రజల మీద ఈ ప్రాంతం మీద కక్ష తీర్చుకుంటున్నాడు తప్ప అభివృద్ధి కోసం ఏమాత్రం ఆలోచన చేయడం లేదని విమర్శించారు. ఈ రెండేళ్ల నుండి గడ్డి గంగల పోతే ఏంది.. వడ్లు వాగులో పోతే ఏంది.. నన్ను ఓడించిన ప్రజలు, నన్ను గెలిపించలేని కాంగ్రెస్ పార్టీ ఎడబోతే నాకేంది అన్న చందంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఆవగింజంత ఆత్మగౌరవం, చీమ కాలంత రోషం ఉన్న ఏ కార్యకర్తల అయినా ఏ మనిషి అయినా చివరికి ఆయన ఇంట్లో పని చేసే పనిమనిషి అయినా పట్టుమని పది రోజులు కూడా ఉండలేరని, రాజకీయాలలో గెలుపు ఓటమి అత్యంత సహజమని, కానీ కేపీఆర్ కు ఓటమిని సమీక్షించే ధైర్యం కానీ రాజకీయ విజ్ఞత కూడా ఆయనలో మచ్చుకైన లేదని అన్నారు.గెలిస్తే ఆయన గొప్పతనం ఓడితే ప్రజల తెలివితక్కువ తనం అని భావించే మనస్తత్వం అయనదని అన్నారు. యావత్ తెలంగాణలో నాటి నుండి రెడ్డి సామాజిక వర్గానిదే రాజకీయ ఆధిపత్యం అని జనమెరిగిన సత్యం. ఒకసారి రెడ్డి సామాజిక వర్గం ఎన్నికల్లో ఓడిపోతే రెండవసారి రెట్టింపు పౌరుషంతో పదునైన ప్రణాళికతో ఎన్నికల బరిలో నిలబడి పద్యర్థులను మట్టి కనిపిస్తూ విజయభావుట ఎగురవేస్తారని అన్నారు. తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి అనువైన రాజకీయ పరిస్థితులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏ సామాజిక వర్గానికైనా లేవని, అంతేకాకుండా ప్రతాప్ రెడ్డికి అర్థ బలం, హంగబలం పుష్కలంగా ఉన్నప్పటికీ కూడా వరుస ఓటములు జరుగుతున్నప్పటికీ కూడా ఎందుకు సమీక్ష చేసుకోలేకపోతున్నారో నియోజకవర్గ ప్రజలకు అంతుపట్టడం లేదని అన్నారు. పైపెచ్చు తన ఓటమికి ద్వితీయ శ్రేణి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చివరికి ప్రజలను సైతం భాద్యులని నిత్యం దూషిస్తూ అవమాన పరుస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. తాను మట్టి బిడ్డను వృత్తి రీత్యా ఒక డాక్టర్ ను 40 సంవత్సరాల నుండి ప్రజలతో ప్రజా సమస్యలతో మమేకమై జీవనం సాగిస్తున్నాను.దానికి తోడు 2 పర్యాయాలు ఎంపీపీగా చేర్యాలకు ప్రాతినిధ్యం వహించిన వ్యక్తిగా రెండుసార్లు వరంగల్ ఎంపీగా పోటీ చేసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని సీట్లు కాకపోయినా కనీసం దళిత రిజర్వుడు సీట్లలోనైనా అభ్యర్థులు ఎవరు ఉండాలి అనే అంశాన్ని కూడా తమ దృష్టికి తీసుకురాకుండా కనీసం మర్యాద ఇవ్వకుండా అవమానపరిచాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీగా పని చేసిన కాలంలో రెండు సందర్భాల్లో సర్పంచ్ ఎన్నికల్లో స్వర్గీయ అవశర్ల ఆంజనేయులు, ఆముదాల జయప్రద ల పార్టీ తరఫున అభ్యర్థుల ఎంపిక సందర్భంలోనూ వారి గెలుపునూ నాదేనని ప్రధానమైన పాత్ర అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈయన పనిచేయడం కంటే ఈయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం కంటే బండెడు రాళ్లు కట్టుకొని బావిలో దూకడం మేలని ఆవేదన వెలిబుచ్చారు. ఇంకా ఎంతో కాలం మౌనంగా ఉండలేనని, భజనపరుడిగా అంతకన్నా ఉండలేనని ఇంకా మౌనంగా ఉంటే ఈ ప్రాంతానికి మరింత నష్టం జరుగుతుందన్నటువంటి ఆలోచనతోనే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన సొంత రియల్ ఎస్టేట్ సంస్థ, జేబు సంస్థలాగా మార్చాడని, తాను తలుచుకుంటే అందలం లేకుంటే పాతాళం అనే చందంగా వ్యవహరిస్తున్నాడని, తాను ఓడిపోయానని కక్ష తోటి పార్టీని, నియోజకవర్గంలో ఓట్లేసిన ప్రజలను కూడా నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి కాయకల్ప చికిత్స చేయకుంటే పార్టీ మనుగడకే కష్టమని తెలియజేశారు.

## మెగా రక్తదాన శిబిరం సక్సెస్

**- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

జడ్చర్ల, ఫిబ్రవరి 3 (జనంసాక్షి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు జడ్చర్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుటిన రోజు సందర్బంగా మంగళవారం ప్రేమ్ రంగా గార్డెన్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం రికార్డు స్థాయిలో విజయవంతమైంది. లక్ష్మారెడ్డి పిలుపు మేరకు 1296 మంది అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుటిన రోజు సందర్బంగా వరుసగా 22వ ఏడాది కూడా ఈ భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్బంగా రక్త దాతలను మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించి, ప్రాణదాతలుగా నిలిచిన వారి ప్రేమ వెలకట్టలేనిదని కొనియాడారు. నియోజకవర్గంలోని జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్, గొల్లపల్లి చౌరస్తాల్లో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లను లక్ష్మారెడ్డి కట్ చేశారు. కార్యకర్తలు ఆయనను గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలను ఇంత గొప్పగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ లక్ష్మారెడ్డి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మారెడ్డి పుట్టిన రోజు



సందర్భంగా జడ్చర్ల ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, జనంసాక్షి జడ్చర్ల విలేఖరి గోనెల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






## వైద్య ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి**

రాయి కోడు, ఫిబ్రవరి 3,(జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రైకోడ్ లోని పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారతో మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైకోడ్ మునిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్. నాయకులు సంగమేశ్వర్ పాటిల్, భీమన్న, సుభాష్, డాక్టర్ వెంకటేశం, దుర్గేష్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మెదక్, ఫిబ్రవరి 3(జనం సాక్షి): అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి లో జరిగింది. మృతుని భార్య ఎల్లాపురం ప్రమీల తతన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎల్లాపురం వెంకటేశం (50) పులి పని చేస్తూ జీవించేవాడు. గత కొన్ని రోజులుగా దుర్వ్యసనాలకు తాగుడుకు బానిసైన వెంకటేశం పనికి వెళ్లకుండా మద్యం తాగుతూ ఉండడంతో అప్పుల పాలయ్యాడు. దీంతో కొన్ని రోజుల క్రితం ఉపాధి నిమిత్తం సూరారం ప్రాంతానికి తన భార్య ప్రమీల తో కలిసి వెళ్ళాడు. గత నెల 25వ తేదీన సూరారం నుండి పోదంశెట్టిపల్లి వెళ్లి వస్తానని వచ్చిన వెంకటేశం



గత వారం రోజులుగా గ్రామంలోని ఉన్నాడు. మంగళవారం సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం శవాన్ని మీద జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా అకాడమిక్ హైట్స్ పాఠశాల వార్షికోత్సవం

అమీన్పూర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి) విద్యార్థులు చదువుల్లో క్రీడల్లో రాణించినప్పుడే పాఠశాలకి గుర్తింపు వస్తుందని అకాడమిక్ హైట్స్ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బీరంగూడ పట్టణంలోని అకాడమిక్ హైట్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం రాత్రి శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# 15వ వార్డులో నారాయణ గుప్తా ప్రచారం

## ప్రచార రథాన్ని ప్రారంభించిన నర్సారెడ్డి








**తూప్రాన్, పిబ్రవరి 3 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున హస్తం గుర్తుతో పోటీ చేస్తున్న అన్నపూర్ణ కోడిప్యాక నారాయణ గుప్తా విద్యావేత్త, ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటూ ఎన్నికల బరిలో దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు ఆశీర్వాదాలు, పార్టీ అండదండలు, అలాగే బడుగు-బలహీన - సబ్బండ వర్గాల ప్రజల విస్తృత మద్దతుతో గెలుపే లక్ష్యంగా ఆయన ముందుకు సాగు తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తుంకుట నర్సారెడ్డి చేతుల మీదుగా ప్రచార రథన్ని ప్రారంభించారు. మాజీ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మనోహరాబాద్ కృష్ణ గౌడ్, నాయిని నరసింహా గౌడ్, హిమాంపూర్ సత్తా గౌడ్, బొడ్డు నాగభూషణం, ఉమర్, సాయిరాం, గడ్డం భూమయ్య, గాండ్ల వీరేష్ యాదవ్, నరేష్, విజయ్, జాఫర్, బాబినాయుడు, చిక్కి వెంకట్ రెడ్డి, నాగరాజు, షరీఫ్, అఫ్సర్, నర్సింలు, 15వ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఊర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య

**ఊర్కొండ ఫిబ్రవరి 03 (జనం సాక్షి)**
గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని గుడిగానిపల్లి, మాదారం, బొమ్మరాసిపల్లి గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్స్, పంచాయతీ కార్యదర్శులతో రాబోయే వేసవిలో ప్రజలు ఎలాంటి తాగునిటి సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, రిపేరు చేయాల్సిన బోర్ మోటార్లు ఏమైనా ఉంటే వాటిని రిపేరు చేయించుటకు, పైపు లైన్ లీకేజిలు బాగుచేయించుటకు, హ్యాండ్ పంపులు రేపేరు చేయించుటకు, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయుటకు లీజ్ బోర్లు మాట్లా డుకొని సిద్ధంగా ఉండుటకు సూచనలు చేశారు. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టి గ్రామాలను పరిశుభ్రతతో ఉంచుటకు చర్యలు తీసుకొనుటకు తెలియ జేశారు. మండల్ లెవెల్ టీం సభ్యులు సంధ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోహిత్, అసిస్టెంట్ ఇంజనీర్, లక్ష్మణ్, ఎంపీఓ, సర్పంచ్‌లు మల్లేష్, తిరుపతమ్మ, రుక్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు

## - చేయించిన 6 వార్డు మెంబర్ రాజ్యలక్ష్మి

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 3 జనం సాక్షి**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆరో వార్డులో గత రెండు సంవత్సరాల నుండి పైప్ లైన్ లీకేజీ గురి అవుతున్న మంచినీటి పైప్లైన్‌కు సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లాగా వారి సహకారంతో నూతనంగా ఎన్నికైన సదర్ 6వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి దగ్గరుండి పైప్లైన్ మరమ్మతులను చేయించారు. ఈ సమస్య పరిష్కరిం చిన సర్పంచ్ ముంతమద్దిలేటి యాదవ్, 6వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మికి గ్రామపంచాయతీ సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏదుట్ల శ్రీను మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 3జనం సాక్షి**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సోమవారం గ్రామానికి చెందిన ఏదుట్ల శ్రీను తన వ్యవసాయ పొలంలో టాక్టర్ పనులు చేస్తుండగా వరిమడి ఎక్కే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి శ్రీను ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇట్టి విషయము తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడూ మేఘారెడ్డి వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో శ్రీను మృతదేహాన్ని పరామర్శించి ఆయన కుటుంబానికి ప్రగాడ సంతాపం వ్యక్తం చేస్తూ శ్రీను మరణము చాలా బాధాకరమని ప్రభుత్వం పరంగా అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, గ్రామ సర్పంచ్ ముంతా మద్దిలేటి యాదవ్, ఎస్సై హిమబిందు పాల్గొన్నారు.



# మక్తల్ మున్సిపల్ బరిలో 65 మంది అభ్యర్థులు

## - 22 నామినేషన్లు విత్ డ్రా

**మక్తల్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి)**
మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మక్తల్ మున్సిపాలిటీలో 22 మంది అభ్యర్థులు తమనామినేషన్లను విత్ డ్రా చేసుకున్నట్లు కమిషనర్ శ్రీరాములు తెలిపారు. 16 వార్డులకు గాను 65 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. బిఎస్పి 8, బిజెపి 14, కాంగ్రెస్ 16, యంఐయం 3, బిఆర్ఎస్ 14, జనసేన 3, స్వతంత్రులు 7 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం

## - వార్డు సభ్యులు-మద్రాసు శివ యాదవ్

**వెల్దండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి):**



సాటి మనిషికి ఆపద వస్తే కష్టకాలంలో సహాయం చేయడానికి యువ ప్రజాప్రతినిధులు ముందుంటున్నారు. మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న వెంకట్ రామ్ మాతృమూర్తి బిచ్చ్యాని అనారోగ్యంతో మంగళవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చెదురుపల్లి గ్రామ వార్డు సభ్యులు మద్రాస్ శివా యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 2 వేల రూపాయలు అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని అధైర్య పడకుండా ఉండాలని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు తగుళ్ల రాజు యాదవ్, కమ్మగోని మహేష్ గౌడ్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
రాష్ట్రంలోని ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని సిద్దిపేట బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఎల్లు రవీందర్ రెడ్డి లు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 14 వార్డులో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల బాకి కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో దివ్యాంగుల, వృద్ధులు, వితంతు పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా.. ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సూచనలతో కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నాయకులు కంటెం రాజు, నర్సింలు,ప్రభాకర్ రెడ్డి ,పత్రి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

